CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ గణేశ పంచ రత్న మాలా

ప్ర చా ర కు లు

సు జ న వి ధే యు డు

మనికొండ కాశీవిశ్వనాథము

రామా బైండింగ్ వర్క్స్ (రిజిష్టర్డు,)

[స్థాపితము : 1937]

కందులవారి పేటి :: విజయవాడ-1.

(కృష్ణాజిల్లా) A P.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీశ్రీశ్రీ శృంగేరి జగద్గురు శంకరాచార్య
శ్రీ భారతీ తీర్థ మహాస్వామివారు మా విజయవాడపురము
నకు విజయముచేసిన సందర్భమున శ్రీ గణేశపంచరత్న
మాలలను ఈ పుస్తకరాజమును(1000)ప్రతులను శ్రీక్రోధన
నామ సంవత్సర మాఘ మహాశివరాత్రి పుణ్య పర్వదినమున

8 - 3 - 1986 తేదిన సమర్పించినాము,

ఇట్లు,
మునికొండ కాశీవిశ్వనాథము
విజయవాడ - 1.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ గణేశ పంచరత్న మాలా



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శారదాస్తుతిః (కరుణశ్రీ విరచితా)

సదానంద రూపాం చిదానందదీపాం
శరచ్చంద్రవర్ణాం రసశ్రీ ప్రపూర్ణామ్ ।
ఉదాత్తాం సువృత్తాం కృపాయత్తచిత్తాం
ప్రసన్నాస్యబింబాం భజే శారదాంబామ్ ॥ ౧

శతానందజాయాం సతాం శ్లాఘనీయాం
త్రిలోకైకపూజ్యాం సుధీప్రాజ్యరాజ్యామ్ ।
సవిత్రీం సుగాత్రీం జయశ్రీ ప్రదాత్రీం
ప్రసన్నావలంబాం భజే శారదాంబామ్ ॥ ౨

గృహీతాక్షమాలాం త్రిలోకైకమూలాం
స్ఫురన్మందహాసాం సుధాసింధువాసామ్ ।
ఉదారాం సుహారాం నవోల్లాసపూరాం
ప్రసాదావిలంబాం భజే శారదాంబామ్ ॥ ౩

కళాసు స్ఫురంతీం కటాక్షాన్ కిరంతీం
కళంకం హరంతీం కలం వ్యాహరంతీమ్ ।
ప్రశాంతాం సుకాంతాం ప్రదీప్తాగమాంతాం
విపంచీ విలంబాం భజే శారదాంబామ్ ॥ ౪

సువర్ణాంచితాంగీం సులావణ్య భంగీం
పురఃకల్పవల్లీం పురంధ్రీమతల్లీమ్ ।
పురాణీం సువేణీం వికల్పద్మపాణీం
స్మితశ్రీకదంబాం భజే శారదాంబామ్ ॥ ౫

శ్రీ చరణ భక్త రేణుః
మనికొండ రామయ్యాస్మినామాత్మజః
కాకీ విఘ్నేశ్వరశర్మ

Sri Vidyabharati Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

"జగద్గురు"

శ్రీ శృంగేరీ శ్రీ మదభినవవిద్యాతీర్థ స్వాములవారి ఆజ్ఞానుసారముగా స్వామివారి ఆశీస్సులతో

బ్రహ్మశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి (కరుణాశ్రీ) గారి

అనువాద తాత్పర్యములతో

సర్వేశ్వర ప్రీత్యర్థము

సకల విఘ్న నివారణార్థము

సమస్త భక్తజన నిత్యపారాయణార్థము

శ్రీ గణేశ స్తోత్ర మాలికలను ముద్రించి సమర్పించుచున్నాను.
భక్తులు ఈ స్తోత్రమునను పఠించి అభ్యుదయ
పరంపరలను పొందుదురుగాక.

భవదీయుఁడు

భక్తజన పరమాణుపు

మనికొండ కాశీవిశ్వనాథము

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri



శ్రీ మదభినవవిద్యాతీర్థస్వామి * * శ్రీ భారతీతీర్థస్వామి

శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్యపర్య పదవాక్య ప్రమాణ పారావారపారీణ యమనియమాసనప్రాణాయామప్రత్యా హారధారణాధ్యాన సమాధ్యష్టాంగయోగానుష్ఠాననిష్ఠ తపశ్చక్ర వర్త్యనాద్యవిచ్ఛిన్న శ్రీ శంకరాచార్య గురుపరంపరాప్రాప్త పద్ధ ర్మసంస్థాపనాచార్య వ్యాఖ్యాన సింహాసనాధీశ్వర సకలనిగమాగమ సారహృదయ సాంఖ్యత్రయప్రతిపాదక వైదికమార్గ ప్రవర్తక సర్వతంత్ర స్వతంత్రాది రాజధాని విద్యానగర మహారాజధాని కర్ణాటక సింహాసన ప్రతిష్ఠాపనాచార్య శ్రీ ముద్రాధిరాజ గురు భూమండలాచార్యఋష్యశృంగపురవరాధీశ్వరతుంగభద్రాతీరవాసి శ్రీ మద్విద్యాశంకర పాదపద్మారాధక

"శ్రీ జగద్గురు"

(శ్రీ చంద్రశేఖర భారతీస్వామి గురు కరకమల సంజాత)

శ్రీ జగద్గురు శృంగేరీ శ్రీ మదభినవవిద్యా తీర్థ స్వాముల గురుకరకమల సంజాతులు

శ్రీ జగద్గురు శ్రీ భారతీతీర్థ స్వామివారు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri



శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

"జగద్గురు"

శంకరభగవత్పాదులు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ గణేశ పంచరత్న మాలా

శ్రీ జగద్గురు శంకరాచార్య విరచితము

౧

ముదాకరా త్తమోదకం సదా విముక్తి సాధకం
కళాధరావతంసకం విలాసలోక రక్షకమ్ ।
అనాయకైకనాయకం వినాశితేభదైత్యకం
నతాశుభాశునాశకం నమామి తం వినాయకమ్ ॥

మోదకములను ప్రమోదముతో హస్తమున ధరించిన వాడును, ఎల్లప్పుడు మోక్ష ప్రాప్తికి సాధనమైనవాడును, చంద్రుని శిరోమణిగా అలంకరించుకొన్నవాడును, లీలామాత్రముచేతనే సకల జగతులను సంరక్షించువాడును, అనాథులకు నాథుడును, గజాసుర సంహారకుడును, సమస్కరించు భక్తుల అమంగళములను అతి శీఘ్రముగ నశింపజేయువాడునైన వినాయకునకు వినయముతో చేమోడ్చుచున్నాను

౨

నతేతరాతి భీకరం నవోదితార్క భాస్వరం
నమత్సురారి నిర్ఝరం నతాధికాపదుద్ధరమ్ ।
సురేశ్వరం నిధీశ్వరం గజేశ్వరం గణేశ్వరం
మహేశ్వరం తమాశ్రయే పరాత్పరం నిరన్తరమ్ ॥

దురహంకారులకు మిక్కిలి భయంకరుడును, అప్పుడే ఉదయించిన సూర్యుని కాంతివంటి కాంతిగలవాడును, దీపదానపులచే నమస్కరింపబడుచున్నవాడును, వినమ్రులైన దానులను కష్టపరంపరలోనుండి గట్టెక్కించువాడును, దేవతలకు దేవుడైనవాడును, నవనిధులకు అధీశ్వరుడును, గజాననుడును, ప్రమథగణములకు అధ్యక్షుడును, ప్రభువులకు ప్రభుషను, పరాత్పరుడునైన శ్రీ గణేశుని సర్వదా సమాశ్రయించుచున్నాను.

Sri Vidyabharathi Book Centre, Shringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

3

సమస్తలోక శంకరం నిరస్తదైత్య కుంజరం
దరేతరోదరం వరం వరేభవక్త్ర మక్షరమ్ ।
కృపాకరం క్షమాకరం ముదాకరం యశస్కరం
మనస్కరం నమస్కృతాం నమస్కరోమి భాస్వరమ్॥

సకల భువనములకు శుభములు చేకూర్చువాడును, బలవంతులైన రాక్షసులను పాఱద్రోలినవాడును, పెద్ద బొజ్జగలవాడును, సర్వశ్రేష్ఠుడును, శుభ్రమైన గజవదనముగలవాడును, శాశ్వతుడును, కనికరముగలవాడును, అపరాధములను క్షమించువాడును, ఆనందనిలయుడును భక్తుల కీర్తిప్రతిష్ఠలు పెంపొందించువాడును, ఆర్తులకు ఆహ్లాదకరుడును, తేజోమయుడునైన శ్రీ గణేశునకు నమస్కారము చేయుచున్నాను.

4

అకించనార్తిమార్జనం చిరంతనోక్తి భాజనం
పురారిపూర్వనందనం సురారిగర్వ చర్వణమ్ ।
ప్రపంచనాశభీషణం ధనంజయాది భూషణం
కపోలదానవారిణం భజే పురాణవారణమ్ ॥

దరిద్రులదారిద్ర్యదుఃఖమును పోగొట్టువాడును, ప్రతిస్మృతి పురాణములకు ఆలవాలమైనవాడును, పరమేశ్వరుని పెద్దకుమారుడును, అసురుల అహంకారము అణచివేయువాడును, లోకకంటకులకు భయము కలుగువాడును, నాగరాజు భూషణముగ గలవాడును, మదజలధారలతో కూడిన చెక్కిళ్ళుకలవాడును, పురాణపురుషుడునైన గజాననుని భజించుచున్నాను.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నితాన్తకాన్తపన్తకాన్తి మన్తకాన్తకాత్మజం
అచిన్త్యరూప మన్తహీన మన్తరాయకృన్తనమ్ ।
హృదన్తరే నిరన్తరం వసన్తమేవ యోగినాం
తమేకదన్త మేకమేవ చిన్తయామి సన్తతమ్ ॥

మిక్కిలి ప్రకాశించుచున్న దంతకాంతులు కలవాడును, అంతకునకు అంతకుడైన అధిపుని అనుగుపుత్త్రిడును, అవాఙ్మానసగోచరమైన ఆకారముగలవాడును, అంతములేనివాడును, విఘ్నములను త్రుంచివేయువాడును, మహాయోగీంద్రుల మానసములలో నిరంతరము నివసించువాడును, ఏకైకదైవమైన ఏకదంతునే ఎల్లప్పుడు ధ్యానించుచున్నాను.

ఫలశ్రుతి

మహాగణేశ పంచరత్న మాదరేణ యోన్వహం
ప్రజల్పతి ప్రభాతకే హృదిస్మరన్ గణేశ్వరమ్ ।
అరోగతా మదోషతాం సుసాహితీం సుపుత్త్రికాం
సమాహితాయు రష్టభూతి మభ్యుపైతి సోచిరాత్ ॥

ఇది మహాగణేశ పంచరత్నమాలిక, ప్రతిదినము ప్రభాత కాలమున గణేశుని మనస్సులో ధ్యానించుచు దీనిని పఠించువానిని రోగము లంటవు దోషములు స్పృశింపవు. ఇంతేకాక చక్కని సాహిత్యసంపద, సత్సంతానము, సంపూర్ణాయుర్దాయము అష్ట సిద్ధులు అచిరకాలమున అతనికి సంప్రాప్తములగును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

జగద్గురు సచ్చిదానంద శివాభినవ

నృసింహ భారతీస్వామివారు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ గణేశరత్న పంచకమ్

శ్రీ జగద్గురు సచ్చిదానంద శివాభినవ నృసింహ భారతీస్వామి విరచితము

౧

సరాగలోకదుర్లభం విరాగిలోకపూజితం
సురాసురైర్నమస్కృతం జరాపమృత్యునాశకమ్ ॥
గిరా గురుం శ్రియా హరిం జయన్తి యత్పదార్చకాః
నమామి తం గణాధిపం కృపాపయఃపయోనిధిమ్ ॥

సంసారపంక నిర్మగ్నులకు అందరానివాడును, వైరాగ్య సంపన్నులగు వారిచే పూజింపబడువాడును, దేవతలచే రక్షింపబడువాడును, స్మరణమును అపమృత్యువును నశింపజేయువాడును, తన పాదపద్మారాధకులను బృహస్పతిని మించిన వాక్చాతుర్యము గలవారిగను దేవేంద్రుని మించిన సిరి సంపదలు గలవారిగ ననుగ్రహించువాడును, కనికరమునకు పాల కడలివంటివాడు నైన మహాగణాధిపునికి నమస్కరింతును.

౨

గిరీంద్రజాముఖాంబుజ ప్రమోదదాన భాస్వరం
కరీంద్రవక్త్ర మానతాఘసంఘ వారణోద్యతమ్ ।
సరీసృపేశబద్ధకుక్షి మాశ్రయామి సన్తతం
శరీర కాన్తి నిర్జితాబ్జబంధుబాలసన్తతిమ్॥

పార్వతీదేవి ముఖకమల సుగంధము వహించిన దానజల సౌరభముతో నలరారువాడును, గజరాజవదనుడును, భక్తజనుల పాపపుంజములను పటాపంచలుచేయువాడును, నాగరాజుచేచుట్టబడి వయుదరముగలవాడును, బాలభాస్కరునికిరణములను జయించుదేహ కాంతులుగలవాడు నైనమహాగణాధిపతినిసర్వదాస్మరింతును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

శుకాదిమౌనివందితం గకారవాచ్య మక్షరం
ప్రకామమిష్టదాయినం సకామనప్రపంక్తయే ।
చకాసతం చతుర్భుజై ర్వికాసి పద్మపూజితం
ప్రకాశితాత్మతత్వకం నమామ్యహం గణాధిపమ్ ॥

శ్రీ శుకమహర్షి మొదలగువారి మొక్కులందుకొనువాడును, గణపతి గణేశ గజముఖాది గకారశబ్దవాచ్యుడును, శాశ్వతుడును, ఆసక్తితో విన్నమ్రులైన భక్తబృందములకు కోరినకోర్కె లతిశయముగ ననుగ్రహించువాడును, చతుర్బాహుషలతో విరాజిల్లువాడును, వికసిత కమలములచే పూజింపబడువాడును, ఆత్మతత్వమును ప్రకాశింపజేసినవాడునైన మహాగణేశ్వరునికి నేను నమస్కరింతును.

నరాధిపత్వదాయకం స్వరాది లోకదాయకం
జ్వరాదిరోగవారకం నిరాకృతాసురవ్రజమ్ ।
కరాంబుజోల్లసత్సృణిం వికారశూన్యమానసై ఃr
హృదా సదా విధావితం ముదా నమామి విఘ్నపమ్ ॥

తన భక్తులకు రాజభోగముల నొసంగువాడును, స్వర్గాది పుణ్యలోకముల ననుగ్రహించువాడును, జ్వరము మొదలగు వ్యాధులను నివారించువాడును, దుష్టదానవ సమూహమును నిర్మూలించువాడును, హస్తకమలమున అంకుశము విరాజిల్లువాడును, నిర్మల హృదయముల హృద్గదయాంతరముల యందు సర్వదా సంభావింపబడువాడును, విఘ్నముల కధినాథుడునైన మహాగణేశునికి ప్రమోదముతో ప్రణమిల్లుదును.

CC-0. In Public Domain. Digitized by eGangotri

శ్రమాపనోదనక్షమం సమాహితాన్తరాత్మనాం
సుమాదిభిస్సదార్చితం క్షమానిధిం గణాధిపమ్ ।
రమాధవాది పూజితం యమాన్తకాత్మసంభవం
శమాది షడ్గుణప్రదం నమామి తం విభూతయే ॥

ఏకాగచిత్తులైన భక్తుల కష్టములను పరిహారము చేయుటలో సర్వసమర్థుడును, ఎల్లప్పుడు పుష్పపత్ర గంధాక్షతలచే పూజింపబడువాడును, క్షమాగుణ సంపన్నుడును, సకల ప్రమథ గణములకు నధీశ్వరుడును, శ్రీ మహావిష్ణువు మొదలగు దేవతల సేవల నందుకొనువాడును, ముక్కంటి ముద్దుల కుమారుడును, శమదమాది షడ్గుణసంపద ననుగ్రహించువాడునైన మహాగణేశ్వరుని ఐశ్వర్యము నర్థించి ప్రార్థింతును.

ఫలశ్రుతిః

గణాధిపస్య పంచకం నృణా మభీష్టదాయకం
ప్రణామపూర్వకం జనాః పఠంతి యే ముదాయుతాః ।
భవంతి తే విదాంపురః ప్రగీతవైభవా జవాత్
చిరాయుషోధికశ్రియః సుసూనవో న సంశయః ॥

ఇది మహాగణాధిప పంచకము, సమస్తమానవులకు అభీష్టప్రదము శ్రీ గణేశునకు శిరసా నమస్కరించి సంతోషస్వాంతులై ఎవరిస్తోత్రము పఠింతురో వారు జ్ఞానవంతులలో నగ్రేసరులగుదురు. అతిశీఘ్రముగ గొప్పవైభవముతో నలరారుదురు. చిరాయువు సిరిసంపదలు పొందుదురు సత్సంతానవంతులగుదురు. ఇందుకు సందేహము లేదు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

గురువందనమ్

వందే గురుపదద్వంద్వ మవాఙ్మానస గోచరమ్
రక్తశుక్లప్రభామిశ్ర మతర్క్యం త్రైపురం మహః॥

రత్నగర్భం గణపతిం శారదాం చంద్రశేఖరమ్
విద్యాతీర్థగురుం చైవ సంస్మరామః పదేపదే ॥

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

శ్రీ గణేశపంచరత్నమాలను

భక్తులందరు పఠించి స్వామివారి కృపాకటాక్షమునకు

పాత్రులయి తరించగలరు.

ఇట్లు,

జగద్గురువుల కృపాకటాక్షములకు పాత్రులు

మునికొండ కాశీవిశ్వనాధం, వీరి కుమారులు

1. శంకరనారాయణరావు

2. వీరవెంకటు హనుమంతరావు

పౌత్రుడు వైకుంఠనాథ్

సతీమణి నాగమణి

(కందుల మల్లికార్జునరావుగారి ద్వితీయ పుత్రిక)



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ప్ర చా ర కు లు :

మనికొండ కాశివిశ్వనాథం

రామా బైండింగ్ వర్క్స్,

కందులవారివీధి, విజయవాడ - 520 001.

(కృష్ణాజిల్లా.) ఆంధ్రప్రదేశ్,

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మన విజయవాడ నగరమునుంచి శృంగేరీయాత్రి జరుపు కొనుటకు సుఖమయిన మార్గము ఏది అనగా విజయవాడ నుంచి జయంతి ఎక్సు ప్రెస్‌లో ప్రయాణముచేసి మంగళూరు చేరి [కన్నడ] అక్కడనుండి బస్‌మీద శృంగేరిచేరవచ్చును.

శృంగేరీలో భక్తులకు చక్కని వసతి సౌకర్యములున్నవి. అతిథి గృహము లున్నవి. మఠమువారు వచ్చినవారికి అమ్మవారి ప్రసాదముతో అతిథ్యమిచ్చెదరు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

రామా ప్రింటర్స్, విజయవాడ-1.

1986

Sri Vidyabharathi Book Centre, Sringeri